**గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము**
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 07-12-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-12-07 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-12-08 | 2021-12-09 | 2021-12-10 | 2021-12-11 | 2021-12-12 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 3.0 | 12.0 | 8.0 | 12.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.2 | 30.3 | 29.8 | 29.8 | 29.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.2 | 21.0 | 20.7 | 21.6 | 21.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 89 | 88 | 89 | 89 | 88 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 67 | 67 | 69 | 69 | 69 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 2.0 | 2.0 | 1.0 | 1.0 | 2.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 0 | 0 | 0 | 0 | 0 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 3 | 3 | 2 | 2 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలోఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 29-30 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 20-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

రబీ వేరుశనగ విత్తే రైతులు ఇమిడాక్లోప్రిడ్ 2 మి.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుకొనే రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1073 వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మి.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా చూడాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం నారుమడులు పోసుకుంటున్న రైతులు స్వల్పకాలిక రకాలైన ఎన్.ఎల్.ఆర్-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని కిలో విత్తనాలకు 3 గ్రా. కార్బండిజెం చొప్పున కలిపి విత్తనశుద్ధి చేసుకొని విత్తుకోవాలి. • నాట్లు వేసేటప్పుడు ప్రతి 2 మీ. కు 30 సెం.మీ. చొ.న దారులు వదలి నాటుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బోఫురాన్ 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| కంది | • ప్రస్తుతం మొగ్గ దశలో ఉన్న కందిలో మరుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు వంటి కాయ తొలుచు పురుగు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే 5 శాతం వేపగింజల కషాయం (5% NSKE) పిచికారి చేసుకోవాలి. • పూత మొదలయ్యే దశలో ఉన్న పంటలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | మామిడి తోటలలో పూత ఒకే సారి రావడానికి మల్టీ-కె 10 గ్రా./లీ. నీటికి చొ.న 20 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి. |
| ఫీల్డ్ బీన్ | ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| టమోటా | ప్రస్తుత వాతావరణం టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |
| మిరప | ప్రస్తుత వాతావరణం మిరపలో రసం పీల్చే పురుగులు ఆశించడానికి అవకాశం వుంది. నివారణగా అసిటంప్రిడ్ 0.5 గ్రా./లీ. (లేక) సయాంత్రనిలిప్రోల్ 1.2 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |